GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 198 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 09-01-2025 | పేజీలు : 3

సీఎం రేవంత్‌ని కలసిన -బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్

టి మీడియా,జనవరి 8,హైద్రబాద్ బ్యూరో : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం శుభ పరిణామమని, క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ ముఖ్యమంత్రి కి చెప్పారు.

రాష్ట్ర ప్రజల కు మద్దతుగా నిలుస్తాం

- ప్రధాని మోదీ
- విశాఖ నుంచి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

టీ మీడియా, డిసెంబర్ 8 , విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ఎ ా ా దీ భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో విశాఖలో 2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. విశాఖ బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ వర్చువల్?గా పలు ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. రాష్ట్ర ప్రజల కల, విభజన హామీల్లో కీలకమైన విశాఖ రైల్వేజోన్‌తో పాటు పారిశ్రామిక హబ్, గ్రీన్ హైడ్రోజన్ హబ్, బల్క్ డ్రగ్ పార్కులకు శంకుస్థాపన చేశారు. సభా వేదిక పైనుంచి అభివృద్ధి పనులకు ప్రారంభించారు. రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు.రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తాం: ప్రధాని మోదీరాష్ట్రానికి అండగా ఉంటాము: ఈ క్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ అంతే కాకుండా రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని అన్నారు. విశాఖలో తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని వివరించారు. ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని తెలిపారు. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే దానిలో ఒకటి విశాఖకు కేటాయించామని అన్నారు. నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశామని కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాని వివరించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశామని దీని ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయని ప్రధాని తెలిపారు.

ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు : సీఎం చంద్రబాబు

లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు : అనకాపల్లి జిల్లా పూడిమడకలో లక్షా 85 వేల కోట్ల పెట్టుబడితో 1200 ఎకరాల్లో నిర్మించనున్న ఎన్టీపీసీ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ పనులకు ప్రధాని ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 25 వేల మందికి ఉపాధి లభించనుంది. నక్కపల్లిలో 2 వేల ఎకరాల్లో 1867 కోట్లతో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేశారు. దీనివల్ల 10 నుంచి 14 వేల కోట్ల పెట్టుబడులతోపాటు సుమారు 28 వేల మందికి ఉపాధి లభించనుంది. చెన్నై- బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా తిరుపతి జిల్లాలో క్రిస్ సిటీకి వర్చువల్‌గా ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

17 రోడ్ల ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన



రాష్ట్రవ్యాప్తంగా 17 రోడ్ల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. 242 కోట్లతో ఆదోని బైపాస్, 245 కోట్లతో నిర్మించనున్న దోర్నాల - కుంట జంక్షన్, 601 కోట్లతో నిర్మించనున్న సంగమేశ్వరం-నల్లకాలువ, వెలుగోడు-సంద్యాల రోడ్ల విస్తరణ పనులకు ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. చిలకలూరి పేటలో 6 లేన్ల బైపాస్‌ను జాతికి అంకితం చేశారు. వీటితోపాటు రైల్వే ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. గుంటూరు-బీబీనగర్, గుత్తి-పెండేకల్లు రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు శంకుస్థాపన చేశారు.

గ్రూప్-3 పరీక్ష కీ విడుదల

- మరో రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ'

టి మీడియా, జనవరి8, హైదరాబాద్ బ్యూరో : గ్రూప్-3 పరీక్ష ప్రాథమిక కీ ని టీజీపీఎస్సీ విడుదల చేసింది. అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్లలో ప్రాథమిక కీ అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఈనెల జనవరి 12 వరకు గ్రూప్ 3 ప్రాథమిక కీ అందుబాటులో ఉండనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఏవైనా సందేహాలు ఉంటే ఈనెల 12న సాయంత్రం 5 వరకు స్వీకరిస్తామని పేర్కొంది.అభ్యంతరాలను ఇంగ్లీష్?లో తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లోనే పంపాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని కమిషన్ స్పష్టంచేసింది. గ్రూప్-3 పరీక్షలను టీజీపీఎస్సీ 2024 నవంబర్ 17, 18వ తేదీల్లో నిర్వహించింది. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, 2,69,483 మంది

మిగతా 3లో..

మోదీ రాకతో రూ.2.10 లక్షల కోట్ల పెట్టుబడులు

- 7.5 లక్షల మందికి ఉపాధి
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



టీ మీడియా, డిసెంబర్ 8 , విశాఖపట్నం: భారత్‌ను గొప్ప దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? అన్నారు. సదుద్దేశం, సదాశయం ఉంటేనే ఏదైనా సాధ్యమేనని పేర్కొన్నారు. మోదీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఏకతాటిపై నడిపిస్తున్నారని కొనియాడారు. విశాఖలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్? ప్రసంగించారు.ఆత్మనిర్భర్, స్వచ్ఛభారత్ నినాదాలతో మోదీ ప్రజల మనసు గెలుచుకున్నారని పవన్ అన్నారు. నాలుగోసారి సీఎం పదవి చేపట్టిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రావాలని ప్రజలు బలంగా కోరుకున్నారని తెలిపారు. మోదీ రాకతో రాష్ట్రానికి రూ.2.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నాయని పవన్ వెల్లడించారు. పీఎం సడక్ యోజన ద్వారా గ్రామాలకు కూడా రోడ్లు వేస్తున్నామని అన్నారు.మోదీకి అండగా ఉంటాం: అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలనేది మోదీ ఆశయమన్న పవన్ కల్యాణ్, ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో రాష్ట్రం అంధకారంలో కూరుకుపోయిందని తెలిపారు. అభివృద్ధి అంటే ఆంధ్రా అని చెప్పుకునేలా చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో వెలుగులు నింపుతున్న మోదీకి అన్ని వేళలా అండగా ఉంటామని పవన్ కల్యాణ్ అన్నారు.ప్రజల రుణం తీర్చుకునేందుకే ఈ ప్రాజెక్టులకు శ్రీకారం: బలమైన భారత్ కోసం మోదీ పరితపిస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోనడుపుతున్నారని, కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మారని తెలిపారు. ప్రజల రుణం తీర్చుకునేందుకే ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. పరిశ్రమలు అన్ని ప్రాంతాలకూ విస్తరించాలనేది మోదీ సంకల్పమని పవన్ అన్నారు.బహిరంగ సభకు ముందు విశాఖకు వచ్చిన ప్రధాని మోదీకి గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎంలు రోడ్‌షో నిర్వహించారు.

హెచ్ఎంపీవీ వైరస్ పై అప్రమత్తం

- గాంధీ ఆసుపత్రిలో 40 పడకలతో ఐసోలేషన్ వార్డు
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జాగ్రత్తలు!

టీ మీడియా, డిసెంబర్ 8 ,హైదరాబాద్ బ్యూరో: దేశంలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో గాంధీ ఆసుపత్రి యంత్రాంగం అప్రమత్తమైంది. ఆసుపత్రి ప్రధాన భవనంలోని మూడు, నాలుగు అంతస్తుల్లో 40 పడకలతో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేసినట్లు గాంధీ ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ సునీల్ కుమార్ తెలిపారు. వాటిలో పురుషులకు 15, మహిళలకు 5, పిల్లలకు 20 పడకలు కేటాయించింది. హెచ్ఎంపీవీ వైరస్ కరోనా అంత ప్రమాదం కాదని, సాధారణ ఇన్ఫ్లూయెంజా మాత్రమేనని, వెంటనే వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఇటువంటి వైరస్?లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రి వైద్యనిపుణులు తెలిపారు. "ఈ వ్యాధి అంత ప్రమాదకరమైంది కాదు. నవంబరు, డిసెంబరులో సాధారణంగా వచ్చే ఇన్ఫ్లూయెంజా. ప్రజలు మాస్క్ పెట్టుకోవాలి. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించాలి. ఇప్పటివరకు తెలంగాణలో ఒక్కకేసు నమోదు కాలేదు. కానీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని సునీల్ కుమార్, గాంధీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్-సునీల్ కుమార్తెలిపారు.

ఆసుపత్రులపై ఫోకస్

దేశంలో వ్యాధి వ్యాప్తి ఉన్న కారణంగా నిలోఫర్, ఉస్మానియా ఆసుపత్రుల్లో కూడా ముందస్తు ఏర్పాట్లకు అధికారులు సిద్ధమవుతున్నారు. అనుమానితులు ఉంటే శాంపిళ్లు సేకరించి అవసరమైతే పుణె జాతీయ వైరాలజీ ల్యాబ్‌కు పంపించాలని భావిస్తున్నారు. కరోనా వైరస్?ను ఎదుర్కొన్న అనుభవంతో హెచ్ఎంపీవీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.గతంలో కరోనా సమయంలో ప్రతి ఆసుపత్రిలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేశారు. మౌలిక వసతులు సైతం పెంచి వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గాంధీ ఆసుపత్రి నోడల్ కేంద్రంగా దాదాపు 50వేల మందికి చికిత్స అందించిన విషయం తెలిసిందే. ఆక్సిజన్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడటంతో గతంలోనే గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, నిమ్స్‌లో ఆక్సిజన్ కోసం ప్రత్యేక ప్లాంట్లు తెచ్చారు.

కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

- న్యాయవాదిని తీసుకెళ్లేందుకు అనుమతి
- నిందితుడికి కనిపించే దూరంలోఉంటారన్న జడ్జి

టి మీడియా, జనవరి 8, హైదరాబాద్ బ్యూరో: ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ ఎదుట విచారణకు మాజీ మంత్రి కేటీఆర్ తన వెంట న్యాయవాదిని తీసుకెళ్లేందుకు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. అయితే ముందుగా ముగ్గురు న్యాయవాదుల పేర్లను కోర్టుకు తెలపాలని న్యాయమూర్తి సూచించారు. ఆ ముగ్గురిలో ఒకరు కేటీఆర్ వెంట వెళ్లేందుకు అనుమతిస్తామని న్యాయస్థానం తెలిపింది. తదుపరి విచారణను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసింది.హైకోర్టులో వాదనలు : ఏసీబీ విచారణలో భాగంగా కేటీఆర్‌తో పాటు తన న్యాయవాదిని అనుమతించాలని ఇవాళ లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. కేటీఆర్ తరపున న్యాయవాది ప్రభాకర్‌రావు న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. గతంలోనూ లాయర్ అనుమతికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. ఏపీ రాజకీయ నేత అవినాష్‌రెడ్డి విచారణ సందర్భంగా ఇదే హైకోర్టు అనుమతించిందన్న న్యాయవాది ప్రభాకర్? రావు న్యాయస్థానానికి తెలిపారు. ఏసీబీ తరపున ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేటీఆర్?తో పాటు న్యాయవాదిని అనుమతించొద్దంటూ వాదించారు. ఈ నేపథ్యంలో న్యాయవాదిని అనుమతిస్తే సమస్యేంటని ఏఏజీని కోర్టు ప్రశ్నించింది. అనంతరం ముగ్గురి పేర్లను ఇవ్వాలని కేటీఆర్ లాయర్‌కు సూచించింది.

లాయర్లను అనుమతించకపోవడంతోనే ఏసీబీ నోటీసుల నేపథ్యంలో ఈనెల 6న మాజీ మంత్రి కేటీఆర్ తన న్యాయవాదులతో కలిసి హైదరాబాద్?లోని ఏసీబీ కార్యాలయానికి వెళ్లారు. ఆ సందర్భంగా పోలీసులు లాయర్లను ఏసీబీ ఆఫీస్?లోకి అనుమతించలేదు. దీంతో కేటీఆర్ విచారణకు హాజరుకాకుండా వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఈరోజు హైకోర్టులో కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారుఏసీబీ విచారణకు తన న్యాయవాదిని అనుమతించాలని కోరుతూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. గురువారం విచారణకు రావాలని ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలోఆయన న్యాయస్థాన్ని ఆశ్రయించారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్నారు.

ఏసీబీ విచారణకు అరవింద్‌కుమార్ హాజరు : ఈ కేసులో ఏ2గా ఉన్న అరవింద్‌కుమార్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. హెచ్?ఎండీఏ నుంచి ఎఫ్ఈవోకు హెచ్?ఎండీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బీఎల్ఎన్ రెడ్డి ద్వారా అరవింద్ కుమార్ నిధులు బదిలీ చేశారన్న ఆరోపణలున్నాయి. మరోవైపు ఇదే కేసులో బీఎల్ఎన్ రెడ్డి ఈడీ విచారణకు హాజరయ్యారు. 45కోట్ల 71 లక్షలు విదేశీ సంస్థకు బదిలీ చేసిన వ్యవహారంలో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ దర్యాప్తు చేస్తోంది.

రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స

- మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

టీ మీడియా, డిసెంబర్ 8 , ఢిల్లీ : కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తామని ఆయన వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే, చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయే వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామన్నారు.

2024లో 1.80 లక్షల మంది మృతి

రోడ్డు భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని గడ్కరీ తెలిపారు. 2024 సంవత్సరంలో దేశంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 1.80 లక్షల మంది చనిపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. వీటిలో 30వేల మరణాలు కేవలం హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరిగాయని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల బారినపడిన వారిలో దాదాపు 66 శాతం మంది 18 నుంచి 34 ఏళ్లలోపు యువతే ఉన్నారని చెప్పారు.

10వేల మంది పిల్లలు కూడా

విద్యాసంస్థల పరిసరాల్లో సరైన ఎంట్రీ పాయింట్స్, ఎగ్జిట్ పాయింట్స్ లేకపోవడం వల్ల గతేడాది దాదాపు 10 వేల మంది పిల్లలు రోడ్డు ప్రమాదాల బారినపడ్డారన్నారని నితిన్ గడ్కరీ తెలిపారు. అందుకే ఆటోరిక్షాలు, విద్యాసంస్థల మినీ బస్సుల పర్యవేక్షణ కోసం నియమాలను అమల్లోకి తేవాల్సి వచ్చిందని గడ్కరీ తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల రవాణా శాఖ మంత్రులతో మంగళవారం దిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమావేశమయ్యారు. రోడ్డు రవాణా సంబంధిత పాలసీలపై వారితో కేంద్ర మంత్రి చర్చించారు. ఆ వెంటనే రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స స్కీంను ఆయన ప్రకటించడం గమనార్హం.

ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేలో అక్రమాలు

- తిరిగి దరఖాస్తుల పరిశీలన
- తప్పుడు వివరాలు నమోదు చేస్తే చర్యలు

టి మీడియా, జనవరి8, హైదరాబాద్ బ్యూరో : ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేలో ఏమైనా అక్రమాలు, అవకతవకలు జరిగాయా? యాప్‌లో ప్రజాపాలన అప్లికేషన్ల వివరాలనే నమోదు చేస్తున్నారా? అర్జీదారుల ప్రయోజనాల కోసం సర్వేయర్లు ఏమైనా తప్పుడు సమాచారాన్ని ఎంటర్ చేశారా? అనే అంశాలపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయిలో 'సూపర్ చెక్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

సూపర్ చెక్ కి శ్రీకారంప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80,54,554 దరఖాస్తులు వచ్చాయి. వీటిపై గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు, పురపాలికల్లో వార్డు అధికారులతోపాటు కొన్ని చోట్ల ఇతర సిబ్బందిని యాప్ సర్వే కోసం సర్కారు ఎంపిక చేసింది. వీరు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సర్వే చేపడుతున్నారు. ఇప్పటి వరకు 68,57,216 దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు వెళ్లి సర్వేయర్లు యాప్

మిగతా 3లో..

బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఏ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు నారాయణ పాల్గొని మాట్లాడుతూ మంగళవారం జరిగిన బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడికి నిరసనగా బుధవారం రాజీవ్ చౌరస్తాలో చేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ నిరసన తెలపడం వారికి రాజ్యాంగంలో ఉన్నది కానీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు కట్టలతో కర్రలతో రాడ్లతో రాళ్లతో దాడి చేయడం సమంజసం కాదు నిరసన తెలుపడం ప్రతి ఒక్కరిది హక్కు ఈ విధంగా కాకుండా రాళ్లతో కట్టలతో దాడి చేస్తే తిరిగి మేము తలుచుకుంటే మీరు తక్కోవడానికి కూడా స్థలం దొరకదు అని ఖబర్దార్ రేవంత్ రెడ్డి అని జిల్లా అధ్యక్షుడు నారాయణ తెలిపారు. 29 రాష్ట్రాల్లో కేవలం రెండు రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ ఉన్నది 19 రాష్ట్రాల్లో బిజెపి ఏకగ్రీవంగా ఎదురు లేకుండా ప్రజలకు సేవ చేయడం జరుగుతుంది. కానీ ఆరు గ్యారెంటీ లపై అమలు చేయకుండా కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి చిట్టి నాయుడు ప్రజలను పక్క దారి పట్టే దానికి ఈ విధంగా పన్నాగం పన్నుతున్నాడు. ప్రజలకు సంవత్సరమౌతుంది ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం దమ్ముంటే డిజాల్ చేసి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరుతున్నాను. రాబోయే కాలంలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రజలు 99 శాతం గెలిపించడానికి ఎదురుచూస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ గుండాలు దౌర్జన్యం తగ్గించుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, సిత్తారి ప్రభాకర్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఏ సీతారాములు, బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షుడు ఎద్దుల రాజు, రాయన్న సాగర్, తిరుమలేష్, సాయి, నరేష్ ,శివ, శ్రీకాంత్, వెంకటేష్ నాయక్, గోపీనాథ్ పాల్గొనడం జరిగింది.

దేవాలయాలలో చోరీకి పాల్పడుతున్న దొంగలు

టీ మీడియా,జనవరి 8, చిన్నంబావి:చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో గత రెండు రోజుల క్రితం దేవాలయంలో చోరీ జరిగింది. ఈ సంఘటన మరువక ముందే మరొక సంఘటన బేక్కేం గ్రామం లోని చరిత్ర కలిగిన పురాతన శివాలయం లో గుర్తు తెలియని వ్యక్తులు గుడి ఆవరణంలో ఉన్న నవ గ్రహాలను ధ్వంసం చేశారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న చిన్నంబావి పోలీసులు, విపనగండ్ల ఎస్సై కే రాణి, ఆధ్వర్యంలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాల చేత విచారణ ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ నిందితులను త్వరలోనే గుర్తిస్తామని పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖాముఖి

టీ మీడియా, డిసెంబర్ 8 ,దేవరకద్ర :దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అధికారులు, మండలం లోని అన్ని గ్రామాల ప్రజలతో ఉదయం నుండి సాయంత్రం దాకా సుదీర్ఘంగా ముఖాముఖి, సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామాల్లోని సమస్యలను ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి తేవడంతో అట్టి సమస్యలపై అధికారులతో చర్చించి, పలు సమస్యలను తక్షణం పరిష్కరించి, మిగితా సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించి, త్వరలో వాటిపై రివ్యూ నిర్వహిస్తానని, అధికారులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని, అధికారులు గ్రామాల్లో పర్యటించి గ్రామ సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే, ఉన్నతాధికారుల దృష్టికి లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు, ప్రజా పాలనలో ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలని సదుద్దేశంతో ఇట్టి కార్యక్రమం తలపెట్టడం జరిగిందని తెలియజేసినరు.

ఉద్యమకారుడికి మృతికి ఘన నివాళులు

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఆర్.ఎం.పి డాక్టర్ శివ నారాయణ మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం తోటి ఉద్యమకారులు బుధవారం క్రిష్ణగిరి లోని ఆయన నివాసానికి చేరుకొని డాక్టర్ శివ నారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఉద్యమకారులు పరామర్శించి ఓదారుస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో శివ నారాయణ చురుకైన పాత్ర పోషించి ఉద్యమ ప్రతిభను చాటారని గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు చిలక రవి. రాష్ట్ర నాయకులు డాక్టర్ లతీఫ్, రాష్ట్ర నాయకులు ఏ ఆర్ గౌడ్. ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల దేవన్న నాయుడు, ఉద్యమ కారులు నాగవరం జయరాములు తెలంగాణ ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం ప్రియులకు షాక్

- తెలంగాణలో ఇక కింగ్ ఫిషర్ దొరకవ్

-యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్

టీ మీడియా, డిసెంబర్ 8 ,హైదరాబాద్ బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో మద్యం ప్రియులకు షాక్? తగిలింది. ఎందుకంటే తెలంగాణకు బీర్ల సరఫరా యునైటెడ్ బ్రూవరీస్ నిలిపివేసింది. దీంతో రాష్ట్రానికి ఏడు రకాలైన బీర్ల సరఫరా నిలిచిపోనుంది. గత ఐదేళ్లుగా ధరలు పెంచలేదని, అందువల్లే సరఫరా నిలిపివేస్తున్నట్లు యూనైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. గత 2019 నుంచి ఇప్పటి వరకు బీర్ల ధరలు పెంచలేదని ఆందోళన వ్యక్తం చేసింది.కింగ్? ఫిషర్? వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం : తెలంగాణలో వినియోగిస్తున్న బీర్ల పరిమాణంలో 88 శాతం యునైటెడ్ బేవరిస్ సరఫరా చేస్తున్న కింగ్ ఫిషర్ బ్రాండ్ ఉన్నట్లు పేర్కొంది. ప్రతి సంవత్సరం తమ బీర్ల సరఫరా ద్వారా రూ. 4500 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెడుతున్నట్లు వివరించింది. ఉన్నపళంగా యూనైటెడ్ బీర్లు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్?కు సమాచారం అందించడంతో దీనిపై ప్రభుత్వం ఆరా తీసింది. రాష్ట్రంలో 80 శాతానికి పైగా మార్కెట్ ఉన్న కింగ్ ఫిషర్ బీర్లు ఆగిపోవడంపై ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.భారీ నష్టాల వల్లే : పెరిగిన ఉత్పత్తి వ్యయానికి తగ్గట్లుగా ధరలు పెంచకపోవడం వల్ల సంస్థకు భారీగా నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ పేర్కొంది. అందువల్ల సరఫరా నిలిపివేశామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని యునైటెడ్ బ్రూవరీస్ సెబీకి పంపిన లేఖలో స్పష్టం చేసింది. మరీ దీనిపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే విషయాలు తెలియాల్సి ఉంది. మరోవైపు కింగ్?ఫిషర్ ప్రియులు ఈ నిర్ణయంతో ఆందోళన చెందుతున్నారు.బూంబూం, బిర్యానీ కోసమేనా? : రాష్ట్ర ప్రభుత్వానికి బీర్ల అమ్మకాలు నిలిపివేయాలని యునైటెడ్ బ్రీవరీస్ తీసుకున్న నిర్ణయంపై మాజీమంత్రి హరీశ్ రావు పలు ప్రశ్నలు లేవనెత్తారు. బీర్లకు సంబంధించిన బకాయిలను బేవరేజ్ కార్పొరేషన్ చెల్లించలేదని యునైటెడ్ బ్రీవరీస్ పేర్కొందని తెలిపారు. యూబీఎల్ నిర్ణయంతో రాష్ట్రంలో కింగ్ ఫిషర్, హీనెకెన్ వంటి ప్రీమియం బ్రాండ్లు రాష్ట్ర ప్రజలకు దొరకవన్నారు. బూంబూం, బిర్యానీ వంటి స్థానిక బ్రాండ్ల బీర్లను ప్రోత్సహించేందుకు ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రయత్నమేనా? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బిల్లుల చెల్లింపులో కూడా వరుస క్రమాన్ని కాకుండా ప్రత్యేక ప్రాధాన్యతలు పాటిస్తున్నారని, అందువల్లే ఈ పరిస్థితి తలెత్తిందా? అని హరీశ్ రావు ప్రశ్నించారు.

పాలకూట విషం ప్రాణాలను తోడేస్తుంది

-కాపాడాలంటూ ఆందోళన బాట

టి మీడియా, జనవరి8, కరీంనగర్ :ఉద్యమాలకు కేరాఫ్‌గా ఖ్యాతికెక్కిన కరీంనగర్‌లో తాజాగా మరో ఉద్యమం తెరపైకి వచ్చింది. పాలకూట విషం నుంచి తమ ప్రాణాలను కాపాడాలంటూ ఆందోళన బాటపట్టారు కాలనీవాసులు. కరీంనగర్ డెయిరీని తమ ఏరియా నుంచి తీసేయాలని కరీంనగర్ డెయిరీ ని తమ ప్రాంతం నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. పాల కంపెనీ తమ ప్రాణాలను తోడేస్తుందని.. డెయిరీ నుంచి వచ్చే కాలుష్యం వల్ల కంటి నిండ నిద్దర ఉండడంలేదు.. కనీసం నీళ్లు కూడా తాగలేని దుస్థితి ఏర్పడింది.. పాల కంపెనీ వల్ల గాలికాలుష్యం.. నీటికాలుష్యంతో అనారోగ్యాల బారిన పడుతున్నామని గొల్లుమంటున్నారు స్థానికులు. పద్మానగర్, రాంనగర్ ఏరియాలో కరీంనగర్ డెయిరీ ద్వారా పాల ఉత్పత్తి జరుగుతుంది. వివిధ ప్రాంతాల నుండి సేకరించిన పాలను ప్యాకింగ్ చేసి సరఫరా చేస్తుంటారు. పాలను నిల్వచేయడం, ప్యాకెట్ తయ్యారు చేసే క్రమంలో కాలుష్యం వెదజల్లుతుంది. అంతేకాకుండా ఆ వ్యర్థ పదార్థాలను ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వకుండానే బయటికి విడుదల చేస్తున్నారనేది స్థానికుల ఆవేదన. ఆరోపణ. డెయిరీకి ఐదు కిలోమీటర్ల వరకు భూగర్భ జాలాలు పూర్తిగా కలుషితం అవుతున్నాయంటున్నారు.ఇక్కడ నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తే 3000 పైగా టి డి ఎస్ వస్తుంది. అలాంటి నీటిని సేవిస్తే వారం రోజులలో మంచం ఎక్కాల్సిందే%%%ఈ కలుషిత నీరు కారణంగా ప్యూరిఫైడ్ మిషన్ కూడా పనిచేయడం లేదు. గత్యంతరం లేక బోరు నీళ్లు వాడితే గేట్లు ఇలా తప్పు పట్టిపోతున్నాయని వాపోయారు.ముఖ్యంగా రాంనగర్, పద్మానగర్ వాసులు బోరు నీళ్లు వాడాలంటే భయపడుతున్నారు. మున్సిపల్ నీటిపైనే ఆధారపడుతున్నారు. ఇక్కడ నీటి కాలుష్యం.. గాలి కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలు..చర్య వ్యాధులు వస్తున్నాయంటున్నారు. ఈ కాలనీలో ఇటీవలే ముగ్గురికి క్యాన్సర్ సోకడానికి కారణం.. ఇక్కడి కాలుష్యమేనంటున్నారు. తాము బతకాలంటే ఇక్కడి నుంచి ఆ డెయిరీని తీసేయాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులకు ఎన్నో ఫిర్యాదులు చేశారు. చివరకు ధర్నాలు చేపట్టారిలా.ఐతే కాలనీవాసుల ఆందోళనలపై స్పందించింది కరీంనగర్ డెయిరీ యాజమాన్యం. నీటి కాలుష్యానికి తమ డెయిరీకి ఎలాంటి సంబంధమే లేదన్నారు కరీంనగర్ డెయిరీ చైర్మన్. డెయిరీ కాలుష్యం వల్ల తమ బతుకులు చిధ్రమవుతున్నాయంటున్నారు స్థానికులు. ఆరోపణలతో కరీంనగర్ డెయిరీ ప్రతిష్టను మసక బార్చవద్దంటోంది మేనేజ్‌మెంట్.

పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు లోన్లు

-నాబార్డ్ డిజిఎం శ్రీకాంత్ జామ్రే

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో : 18 నుండి 60 సంవత్సరాలు వయస్సు ఉండి నాణ్యమైన వ్యవసాయ, అనుబంధ రంగాలలో వ్యాపార అవకాశాలు ఉన్నవారికి, శ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు నాబార్డ్, బ్యాంకింగ్ వ్యవస్థలు లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంరే అన్నారు.పెద్దమందడి మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాల లో కళాశాల, నాబార్డ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అగ్రి క్లినిక్, అగ్రి బిజినెస్ సెంటర్ పై సన్నైజేషన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది అని, అందులో రైతుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో వ్యాపారాత్మక ధోరణిని పెంపొందించేందుకు నాబార్డ్ కృషి చేస్తుంది అన్నారు. బ్యాంకుల ఆర్థిక సహాయంతో రైతాంగం, ఉద్యాన, వ్యవసాయ రంగాలలో ఆసక్తి ఉన్నవారు, నిపుణుల ఎంటర్ప్రెన్యూర్షిప్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అగ్రి క్లినిక్, అగ్రి బిజినెస్ సెంటర్ పథకం కింద ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు 45 రోజుల పాటు శిక్షణ ఇచ్చి, ఒక వ్యక్తికి 20 లక్షల వరకు, అలాగే ఐదుగురు ఉన్న గ్రూప్ కి కోటి రూపాయల వరకు ప్రాజెక్టు కాస్టు ఇవ్వనున్నట్టు తెలిపారు. జనరల్ కేటగిరీకి 30%, మహిళలు ఎస్సీ ఎస్టీలకు 44 శాతం సబ్సిడీ ఉన్నట్లు తెలిపారు. కోవిడ్ తర్వాత ఉద్యాన రంగంలో ఎంటర్ప్రీనర్ షిప్ కి చాలా అవకాశాలు ఉన్నాయి అని ఉద్యాన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. హైడ్రోపోనిక్, విలువల జోడింపు, ఆర్గానిక్ ఫార్మింగ్, తేనె తయారీ, పుట్టగొడుగుల పెంపకం, ఔషధ, సుగంధ ద్రవ్యాల పెంపకం లో వ్యాపార అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సైదయ్య తెలిపారు.అర్హత, వ్యాపార అవకాశాలు ఉన్న ఎంటర్టెన్యూరర్స్ కి బ్యాంకులు లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు వనపర్తి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే అన్నారు. నాబార్డ్ అమలు చేస్తున్న పథకాలలో గురించి మహబూబ్నగర్ క్లస్టర్ డీడీఎంలు షణ్ముఖ చారి, పి. మనోహర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధికారులు గోవింద నాయక్ తో పాటు వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్, గద్వాల్, నారాయణపేట జిల్లాలోని అన్ని బ్యాంకుల రీజినల్ మేనేజర్స్, డిస్టిక్ లీడ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్లు, అంకుర పరిశ్రమల అధికారులు,అగ్రికల్చర్ కాలేజ్, ఫిషరీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ లు, ఎఫ్ఈఓ లు, ప్రొఫెసర్లు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రకెక్కిన మేఘా రక్తదాన శిబిరం

ఒకే రోజు 559 యూనిట్ల రక్తం సేకరణ

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చీర్ల చందర్ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరం అట్టహాసంగా కొనసాగింది.వనపర్తి నియోజక వర్గంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాదిగా జనం తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానాన్ని చేశారు.ఈ రక్తదాన శిబిరాలలో హైయెస్ట్ 559 యూనిట్స్ రక్తం సేకరించినట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం చరిత్రలో నిలిచిపోయిందని వారు పేర్కొనడం గమనార్హం. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని రక్తం దానం చేసిన దాతలు అందరికీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈవీఎం గోదాములకు పూర్తి భద్రత కల్పించాలి

ఒజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో : ఈవీఎం గోదాం భద్రత విషయంలో మాసవారి తనిఖీలో భాగంగా బుధవారం వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న ఈవీఎం గోదామును వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. రిజిస్టర్, గోదాం సిలు పోలీస్ భద్రత అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి స్థానిక తాసిల్దార్ రమేష్ రెడ్డి,వనపర్తి జిల్లా ఎన్నికల తాసిల్దార్ నాగేంద్రం తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో : రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐ.డి.ఒ .సి ప్రాంగణం నుండి నల్ల చెరువు వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లా కలక్టర్ స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీతో కలిసి జెండా ఊపి ప్రారంభించడమే కాకుండా స్వయంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నందునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రతా వారోత్సవాల నుంచి మాసోత్సవాలుగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల కారణంగా నష్టపోతున్న వారిలో యువతే ఉన్నారని చెప్పారు. రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. జిల్లా రవాణాశాఖ అధికారులు లైసెన్సులు జారీ చేసే విషయంలో దృష్టి పెట్టి పకడ్బందీ రోడ్డు భద్రత నియమాలు అమలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ సమాజం మనకు ఎంతో ఇస్తుందని, కాబట్టి మనం కూడా ఇతరులకు ఇబ్బంది కలగకుండా చక్కగా రోడ్డు భద్రత పాటిస్తూ బాధ్యతగా మెలగాలన్నారు. ఇటీవల కాలంలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 50 మంది రోడ్డు భద్రత నియమాలు పాటించని కారణంగా జైలుకు వెళ్లారని చెప్పారు. కాబట్టి రాష్ డ్రైవింగ్ చేసి కష్టాల పాలవకుండా బాధ్యతగా ఉండాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణం స్పందించి సహాయం చేస్తున్న శ్రీనివాస్ అనే యువకుడిని సన్మానం చేసి హెల్మెట్ ను బహుకరించారు. నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, యువజన సర్వీసుల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య ఇతర అధికారులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

టీ మీడియా, జనవరి ,8, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఖిల్లా ఘణపురం మండలం గట్టు కాడిపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి శారదా రెడ్డి దంపతులు.అనంతరం ఖిల్లా ఘణపురం దొంతికుంటతండా మోడల్ స్కూల్లో తన పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి కేకును కట్ చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో వేడుక

వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టినరోజు వేడుకలను మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో, దడవాయులతో, మార్కెట్ యార్డ్ వ్యాపారస్తులతో, హమాలీలతో, కలిసి ఆయన కేకునుకోసిపుట్టినరోజుచేసుకున్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కార్యకర్తలు. ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.సేకరించిన రక్త నిల్వలను వనపర్తి జిల్లా ప్రభుత్వ రక్తనిది కేంద్రానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

ఖని కళాకారుల గొల్లసుద్దుల ప్రదర్శన

టీ మీడియా,జనవరి 8,గోదావరిఖని :కరీంనగర్ జిల్లా, కళాభారతిలో తెలంగాణ ప్రభుత్వము భాషా సాంస్కృతిక శాఖ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ కరీంనగర్ మానేరు విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగినాయి.ఈ వేడుకలలో గ్రామీణ కళాజ్యోతి అవార్డుల ప్రధానం తో పాటు తెలంగాణ కళారూపాల ప్రదర్శనలు కళాభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య బృందం కనుమరుగు అవుతున్న జానపద కళారూపాల గురించినీ పాట లెటు వాయెరో ఓరన్న అనే సుద్దులను ప్రదర్శించి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నగర మేయర్ వై.సునీల్ రావు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,ప్రశంసలను అందుకున్నారు.తెలంగాణ 31 జిల్లాల నుండి వచ్చిన కళారూపాలలో ఖని కి చెందిన గొల్లసుద్దుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ ప్రదర్శనలో కనకం రమణయ్య,మాదరి శ్రీనివాస్,నూకల మొండి,నాగుల శ్రీనివాస్,లెల్లెల వెంకటేశ్వరరావు,కాసర్ల పోచమల్లు, అట్ల జగ్గయ్య, సలిగంటి సంపత్, మొదలగు కళాకారులు పాల్గొని ఫోక్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ జన జానపద వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుండ్ర కృపాదానం, విష్ణుదాస్,గోపాల్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ యొక్క ఉత్సవాలలో గొల్ల సుద్దుల ప్రదర్శనకు అవకాశం కల్పించిన కృపాదానం కి ఖని కళాకారులు కృతజ్ఞతలు తెలియజేసినారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

టీ మీడియా ,డిసెంబర్ 8, ఆత్మకూరు :అమర్ చింత ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఎంపీవో నరసింహయ్య ఈసీ రఘు టి ఏ మల్లికార్జున్ యాదయ్య,దేవన్న రామాంజనేయులు పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి ఎండి గౌస్ ఉమా, శ్యామ్,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవం పోస్టర్ విడుదల

టీ మీడియా, డిసెంబర్ 8 ,ఆత్మకూరు: వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం లో ఇవాళ అఖిల భారత అరే కటిక కుల దేవతల శ్రీ సునామ జకీనిమాత, శ్రీ మలకుమా జకీని మాత అమ్మ వార్ల 22 వ వార్షికోత్సవం సందర్భంగా జారత ఆహ్వాన పత్రిక పోస్టర్ విడుదల చేసిన ఆత్మకూరు అరే కటిక సోదరులు.. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దశరత్ , వైస్ ప్రెసిడెంట్ తులసిరామ్ తిప్పాజీ రావ్, పట్టణ అధ్యక్షుడు మోహన్ లాల్ , నర్సింగ్ రావ్, చిన్న నర్సింగ్ ,ప్రభాకర్ రావు, హరి, నాగేందర్, జ్ఞానేశ్వర్, ఆనంద్,అరుణ్ ,నరేష్ ,శంకర్ కమిటీ సభ్యుడు రమేష్ వనపర్తి వారి ఆధ్వర్యంలో ఈ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.

టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

టీ మీడియా జనవరి 8,ఎండపల్లి : మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఎంఆర్ఓ రవికాంత్ టీ మీడియా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికాంత్ మాట్లాడుతూ. పత్రిక ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తుందని,పత్రిక సమాచారం ధ్వార కనబడని ఎన్నో సమస్యలు జర్నలిస్టుల ధ్వార బయటకు వస్తాయని ప్రజల సమస్యలను అధికారుల, రాజకీయనాయకుల దృష్టికి తీసుకువచ్చి ప్రజా సమస్యలను తీర్చే విధంగా తొడ్పాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రవికాంత్,డిప్యుటీ ఎం ఆర్ఓ అనిల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అశ్విన్,డీజేఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బండి శ్రీధర్, ఉపాధ్యక్షులు తోడేటి మల్లేష్, జిల్లా డీజేఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి పరకాల మనోజ్ గౌడ్, వైద్య సతీష్, సాగర్,కె సురేష్,రియాజ్,పాల్గొన్నారు.

పుర కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం

టీ మీడియా, జనవరి 8, రామకృష్ణాపూర్:క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో పుర చైర్ పర్సన్ జంగం కళ అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది.ఇట్టి సమావేశములో 07 అంశాలతో కూడిన ఎజెండాను మేనేజర్ ఎస్ డి.సాదిక్ అలీ క్యాతనపల్లి పుర కౌన్సిల్ సభ్యులందరికి చదివి వివరించడం జరిగింది.కౌన్సిల్ సభ్యులందరూ కూడా ఏకగ్రీవముగా ఆమోదించడం జరిగింది.ఈ సమావేశంలో పుర కమిషనర్ జి.రాజు,వైస్ చైర్ పర్సన్ అర్రం విద్యా సాగర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు,డిఈ సుమతీ,రెవెన్యూ అధికారి కె.సతీష్,ఎంఏఈ అచ్యుత్,సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగినది.

హత్య కేసులో నిందితునికి జీవిత శిక్ష

టీ మీడియా ,డిసెంబర్ 8 ,ఆత్మకూర్: ఆత్మకూరు మండలం బాలకృష్ణాపూర్ తండాకు చెందిన మూడవత్ మన్నెమ్మ భర్త గోపాల్ నాయక్ పెట్రోల్ పోసి తగులబెట్టి చంపిన సంఘటనపై తీర్పు చెప్పారు. 2020 సంవత్సరంలో ఈ సంఘటన జరగగా అప్పటి సీఐ సీతయ్య ఇన్వెస్టిగేషన్ చేసి మృతురాలు ఇచ్చిన మరణ వాంగ్మూలం పై విచారణ చేసి భార్యను వేధింపులకు గురి చేసి పెట్రోల్ పోసి చంపిన నిందితుడు మూడవత్ గోపాల్ పై అప్పటి సీఐ సీతయ్య చార్జ్ షీట్ ఫైల్ చేశారు. ప్రస్తుత సీఐ శివకుమార్ ఎస్ఐ నరేందర్ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ చే వాదనలు వినిపించి నేరస్థునిపై నేరం నిరూపణ అయినందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం ఆర్ సునీత తీర్పు వెలువరించి యావజ్జీవ కారాగార శిక్ష వేయడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరు కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ప్రజలు ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని కోరారు. నిందితులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు

కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం

ఎస్థానిక సంస్థల్లో కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయం

ఎబీఆర్ఎస్ జిల్లా నేత వాకిటి శ్రీధర్

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమేనని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ఎద్దేవా చేశారు . బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండానే ఎనలేని ఆప్పులు చేసి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివాలా తీయించారని దుయ్యబట్టారు. కేసీఆర్ పదేళ్ళ పాలనలో సంపద సృష్టించి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో ఉంచారని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, కుంటి సాకులు చూపుతూ రైతు భరోసాను ఎగ్గొట్టడానికి కుయుక్తులు పన్నుతున్నారని దెప్పి పొడిచారు. మహిళలకు నెలకు రూ. 2,500 పింఛన్లు, కళ్యాణలక్ష్మి షాదీ మబారక్ లకు అదనంగా ఇస్తానన్న తులం బంగారం ఏమైందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు .రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి ఓటర్లు సిద్దంగా ఉన్నారని వాకిటి శ్రీధర్ హెచ్చరించారు.

పుష్పాలంకరణలో పాల్గొన్న మాజీ మంత్రి

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో : కొండూరు.నరేష్,రామ్ కుమార్ గార్ల ఆహ్వానం మేరకు కలకొండ సునీత రామ్ మోహన్ కూతురు శ్రావణి పుష్పాలంకరణ వేడుక తరుణ్ణి ఫంక్షన్ హాల్ నందు జరిగింది.ఇట్టి వేడుకకు హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శ్రావణి నీ ఆశీర్వదించారు నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్(మాజీ వైస్ చైర్మన్),నందిమల్ల. అశోక్,మంద.రాము, ముద్దు సార్ ఉన్నారు.

శివనారాయణకు నివాళులు

బి.ఆర్.ఎస్ నాయకులు డాక్టర్.శివనారాయణ మంగళవారం జరిగిన రోడ్ ప్రమాదంలో మరణించారు. విషయం తెలిసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కిష్టగిరి గ్రామములో వారి స్వగృహంలో శివనారాయణ పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, మాణిక్యం,ధర్మా నాయక్,చిట్యాల.రాము బి.ఆర్.ఎస్ నాయకులు ఉన్నారు.పలువురికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శ. పెద్దమందడి మండలం బలిజేపల్లి, జంగమాయపల్లి, పామ్ రెడ్డిపల్లి గ్రామాలలో నిరంజన్ రెడ్డి ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.ఇందులో పానుగంటి.పెంటయ్య,వడ్డే. బాల్ చంద్రయ్య, రాములు, పాతిమా బేగం,చిట్టెమ్మ,రాములు కుటుంబాలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జయంతి , శేషివర్ధన్ రెడ్డి, నందిమల్ల.అశోక్, రఘువర్ధన్ రెడ్డి, గోవర్ధన్, సురేష్, సత్యం,నరేష్,కార్తీక్, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యార్థిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్

ఎతెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, జనవరి 8, వనపర్తి బ్యూరో , జడ్చర్ల ఎస్వికేయం పాఠశాలలో స్కూల్ యజమాన్యం జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని మంగళవారం నుంచి నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రజావాణి కార్యక్రమం వల్ల పాల్గొనలేకపోయిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా చిన్నా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు మొదటి ప్రాముఖ్యత ఇస్తూ విద్యలో అనేకమైన మార్పులు చేస్తూ నాణ్యత మైన విద్యను అందరికీ అందించాలని మాతో నిత్యం అంటుంటారని, దేశం గర్వపడేలా విద్యార్థులను తయారు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు పొందాలంటే ఇలాంటి సైన్స్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలన్నారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలుగు తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని దేశ భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.దేశ ప్రగతి శాస్త్ర సాంకేతిక రంగాలలో పరిశోధనలపై ఆధారపడి ఉంటుందన్నారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించిన ఎస్వికేయం స్కూల్ యజమాన్యాని అభినందించడం జరిగింది. ఎస్వికేయం స్కూల్ యజమాన్యం చిన్నారెడ్డి ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

టోకెన్ల జారీలో విషాదం..

-నలుగురు భక్తులు మృతి..!

టి మీడియా,జనవరి 8,తిరుమల: వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీలో విషాదం చోటుచేసుకుంది. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో తోపులాట జరిగింది. భక్తుల మధ్య తొక్కిసలాట చోటుచేసుకోవడంతో నలుగురు భక్తులు మృతి చెందారు. తిరుపతిలోని 9 కేంద్రాల్లో 94 కౌంటర్ల ద్వారా గురువారం నుంచి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు జారీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. అయితే, టోకెన్ల కోసం బుధవారం సాయంత్రమే భక్తులు భారీగా తరలి వచ్చారు. భక్తులు ఒకరు అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని ఆసుపత్రికి తరలించేందుకు మెయిన్ గేట్ ఓపెన్ చేశారు. దీంతో ఒక్కసారిగా భక్తులు పెద్ద ఎత్తున దూసుకు రావడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. తొక్కిసలాటలో గాయపడిన బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్నారు.జనవరి 10, 11, 12 తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి మొదటి మూడు రోజులకు గానూ 1.20 లక్షల టోకెన్లను గురువారం ఉదయం జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది. మిగిలిన రోజులకు సంబంధించి ఆయా తేదీల్లో తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో టికెట్ల జారీ టీటీడీ ఏర్పాట్లు చేసింది.

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

తిరుపతిలోని విష్ణు నివాసం దగ్గర జరిగిన తోపులాటలో నలుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టోకెన్ల కోసం వచ్చిన నలుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలిచివేసిందని సిఎం అన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అందుతున్న చికిత్సపై అధికారులతో సీఎం ఫోన్లో మాట్లాడారు. జిల్లా, టీటీడీ అధికారులతో ఎప్పటికప్పుడు సీఎం సమీక్షిస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయ చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ప్రభుత్వం అండగా ఉంటుందిః నారా లోకేష్

తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించారు. నలుగురు భక్తులు మృతి చెందడం తీవ్ర మనోవేధనకు గురిచేసిందన్నారు. ఇటువంటి అవాంఛనీయ ఘటనలకు తావీయకుండా టీటీడీ మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మృతి చెందిన భక్తుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

ప్రాణాలు కోల్పోవడం విచారకరంః వైఎస్ జగన్

తొక్కిసలాటలో భక్తులు మరణించడంపై మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు. తక్షణం అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు కోలుకోవాలని ఆకాంక్షించారు.

సీఈఓకు వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే

-స్థానికులకు ఉద్యోగుల అవకాశం కల్పించాలి

టీ మీడియా,జనవరి 8,గోదావరిఖని:రామగుండం నియోజకవర్గంలో ఆర్ఎఫ్సిఎల్ వల్ల ప్రభావితమైన గ్రామాలు ఎల్కలపల్లి,లక్ష్మీపురం, వీర్లపల్లి,తదితర గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్ఎఫ్సిఎల్ సిఈఓ అలోక్ కు బుధవారం వినతి పత్రాన్ని అందజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆర్ఎఫ్సిఎల్ ప్రభావిత గ్రామాల కమ్యూనిటీలు,సంక్షేమానికి సహకరించడంలో ఆర్ఎఫ్సిఎల్ ఎల్లప్పుడూ ముందుడాలన్నారు.ప్లాంట్ పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి వచ్చాయని వీటిలో మౌలిక సదుపాయాలు,సరైన పారిశుధ్యం లేకపోవడం, తగినంత తాగునీటి సౌకర్యాలు,నైపుణ్యాభివృద్ధి లేకపోవడం గమనార్హంంటు పేర్కొన్నారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎల్కలపల్లిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం,లక్ష్మీపురం తోపాటు వీర్నపల్లి గ్రామాలకు మెరుగైన ఆర్ ఆర్ (పునరావాసం మరియు పునరావాసం) ప్యాకేజీని అందించాలని కోరారు.స్థానిక ప్రజలకు 80% ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించాలని పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాడంతో పాటు యువతకు వృత్తి శిక్షణను అందించాలన్నారు.పర్యావరణ పరిరక్షణ ఉచిత ప్లాంటేషన్ మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ కోసం చర్యలు చేపట్టాలని అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఆర్ఎఫ్సిఎల్ సిఎస్ఆర్ నిధులను కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్సిఎల్ ఎచ్ఆర్.సోమనాథ్, అధికారులు అజయ్, పోలీస్ అధికారులు ఏసీపీ మడత రమేష్,ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్,మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు ఆసిఫ్ పాషా,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ కు భూమి పూజ

టీ మీడియా, డిసెంబర్ 8, దేవరకద్ర: మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు,గతంలో నిరుపేదలకు ఇందిరమ్మ కట్టించిన ఘనత మా ప్రభుత్వమే అన్నారు, ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు, ఒక్కొక్కరికి నియోజకవర్గాన్ని 3500 ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగినది లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు ఊరురు తిరిగి సర్వే చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ భూమి పూజ చేయడం జరిగినదన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేలో అక్రమాలు

ద్వారా వివరాలను సేకరించారు.సర్వే పూర్తయినటువంటి వాటిలో సూపర్ చెక్ పేరుతో ఐదు శాతం(4.02 లక్షలు) దరఖాస్తులను గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు ఆ శాఖ పీడీ(ప్రాజెక్ట్ డైరెక్టర్), గ్రామాల్లో ఎంపీడీవో(మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్), పురపాలికల్లో కమిషనర్ల లాగిన్‌కు పంపిస్తున్నారు. వీరు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి సర్వేయర్లు యాప్‌లో నమోదు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయో? లేదో? అనే అంశాన్ని మరోసారి పరిశీలిస్తారు. ఎక్కడైనా తప్పుడు వివరాలు నమోదు చేసినట్లుగా తేలితే సర్వేయర్లపై చర్యలు తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి.సంక్రాంతి తర్వాత గ్రామసభలు జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) మినహాయిస్తే రాష్ట్రంలో ప్రజాపాలనలో మొత్తం 69,83,895 అప్లికేషన్ వచ్చాయి. వీటిలో 65,22,849(93శాతం) దరఖాస్తులకు సంబంధించి యాప్ సర్వే పూర్తయ్యింది. సంక్రాంతిలోపు 32 జిల్లాల్లో ఈ సర్వే పూర్తి కానుంది. జీహెచ్ఎంసీలో మాత్రం మరింత సమయం పట్టే అవకాశముంది. సర్వే పూర్తయిన జిల్లాల్లో సాధ్యమైనంత వేగంగా 'సూపర్ చెక్' పూర్తిచేయాలని అధికారులు యోచిస్తున్నారు.

నెలఖరులోగా లబ్ధిదారుల జాబితా ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి జాబితాను రూపొందించే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత గ్రామసభలు ఏర్పాటు చేయడానికి సన్నాహాలను చేస్తున్నారు. ఇందులోనే అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఉండనుంది. ఇందిరమ్మ కమిటీలు ఈ లబ్ధిదారుల ఎంపికలో ముఖ్య పాత్ర పోషించనున్నాయి. ఇప్పటికే ఇందిరమ్మ కమిటీలను ఉమ్మడి జిల్లాలక ఇన్‌ఛార్జి మంత్రులు ఆమోదించారు. ఎక్కడైనా కమిటీలు ఏర్పాటు కాకపోతే ఈ వారం రోజుల్లో పూర్తి చేయడానికి అధికారులు సమయాత్తమవుతున్నారు.

గ్రూప్-3 పరీక్ష కీ విడుదల

మాత్రమే పరీక్షకు హాజరయ్యారు.గ్రూప్?-3 ప్రిలిమినరీ కీతో పాటు టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. 2023 జులైలో నిర్వహించిన పరీక్షకు సంబంధించి ఎంపికైన 171 మంది అభ్యర్థుల జాబితా విడుదల ప్రకటించింది. మరో రెండ్రోజుల్లో గ్రూప్-2 పరీక్ష ప్రాథమిక 'కీ' విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేశామని కూడా కమిషన్ వెల్లడించింది. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం మీడియాతో చిట్ చాట్ లో ఈ విషయాలను ప్రకటించారు.ప్రభుత్వం సహకరిస్తే షెడ్యూల్ సిద్ధం చేస్తాం : షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని, టైం షెడ్యూల్ ప్రకారమే రిజల్ట్ వచ్చేలా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. అభ్యర్థులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు. నిరుద్యోగులకు టీజీపీఎస్సీపై నమ్మకం కలిగేలా పనిచేస్తున్నామని బుర్రా వెంకటేశం చెప్పారు. ఫలితాల ఆలస్యానికి ఆస్కారమే లేదన్నారు. మార్చి 31 లోపల ఖాళీల జాబితా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదే జరిగితే ఏప్రిల్?లో భర్తీపై కసరత్తు చేసి, మే నుంచి నోటిఫికేషన్లు ఇస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.పరీక్షలతో సంబంధం లేనివారు ఒక్కోసారి అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఘాటుగా విమర్శించిన బుర్రా వెంకటేశం, ఇకపై ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పేపర్ లీకేజీ సమస్యను అధిగమించేందుకు కొత్త విధానాలను అవలంబించే యోచనలో ఉన్నట్టు వివరించారు. భవిష్యత్తులో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించి, మరుసటిరోజే కీ విడుదల చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రూప్-3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక అప్‌డేట్ - పరీక్షల షెడ్యూల్ విడుదల